# కేటీఆర్ పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎంపీ వద్దిరాజు


సభా స్థలాన్ని పరిశీలించి సూచనలు చేస్తున్న ఎంపీ వద్దిరాజు

ఇల్లెందు, నవంబర్ 18: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటన ఏర్పాట్లను ఇల్లెందు నియోజకవర్గ ఇన్‌చార్జి, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర శనివారం పరిశీలించారు. పట్టణంలో ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంటకు కేటీఆర్ షో ప్రారంభమయ్యే ప్రాంతం, అనంతరం జరిగే సభ స్థలాన్ని పరిశీలించారు. ఆయన వెంట ఇల్లెందు ఏఎంసీ చైర్మన్ హరిసింగ్‌నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, నాయకులు మడత వెంకట్‌గౌడ్,ఎస్ రంగనాథ్, జేకే శ్రీను, మహేందర్ తదితరులు ఉన్నారు.

## కేసీఆర్ రుణం తీర్చుకోవాల్సిన సమయమిది..

- ఆయనను మూడోసారి కూడా ముఖ్యమంత్రిని చేద్దాం..
- చింతకాని ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు


పందిళ్లపల్లిలో మాట్లాడుతున్న లింగాల కమల్‌రాజ్

చింతకాని, నవంబర్ 18: దళితబంధు ద్వారా దళితుల ఆర్థిక స్థితిగతులు మార్చిన గొప్పమనీషి సీఎం కేసీఆర్ అని జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ అభ్యర్థి లింగాల కమల్‌రాజు పేర్కొన్నారు. పైలట్ ప్రాజెక్టు ద్వారా మండలంలోని ప్రతి ఎస్సీ కుటుంబానికీ రూ.10 లక్షల దళితబంధు సాయం అందించి దళితులను ఆర్థికంగా బలోపేతం చేసిన మహోన్నతుడు కేసీఆర్ అని స్పష్టం చేశారు. దళితులను అంతలా ఆదుకున్న కేసీఆర్ రుణం తీర్చుకునేందుకు ఈ ఎన్నికలే సరైన సమయమని అన్నారు. ఇందుకోసం మధిర నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరేద్దామని, కేసీఆర్‌కు అండగా నిలుద్దామని, మూడోసారి కూడా ఆయనను ముఖ్యమంత్రిని చేద్దామని పిలుపునిచ్చారు. చింతకాని మండలంలో శనివారం పర్యటించిన ఆయన.. బస్వాపురం, గాంధీనగర్‌కాలనీ, బొప్పారం, పందిళ్లపల్లి, అనంతసాగర్, జగన్నాథపురం, మత్కేపల్లి నామవరం, నాగులవంచ తదితర గ్రామాల్లో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావుతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పథకం తొలినాళ్లలోనే చింతకాని మండలంలో రాజకీయాలకు అతీతంగా అన్ని ఎస్సీ కుటుంబాలకూ దళితబంధు అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఈ 70 ఏళ్లలో దళితుల కోసం ఇలాంటి పథకాన్ని ఏ ప్రభుత్వమూ అమలుచేయలేదని స్పష్టం చేశారు. బ్యాంకులతో ముడిపెడుతూ రూ.50 వేలు, రూ.లక్ష చొప్పున గత పాలకులు ఇస్తామన్న రుణాలు అందక దళితులు ఎన్నో ఇబ్బందులు పడేవారని గుర్తుచేశారు. వీటన్నింటికీ చరమగీతం పాడుతూ రూ.10 లక్షల సాయాన్ని నేరుగా అందించడంతో వారు ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారని అన్నారు. ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పెంట్యాల పుల్లయ్య, పర్చగాని తిరుపతి కిశోర్, గురజాల హనుమంతరావు, మంకెన రమేశ్, బొగ్గారపు రాంబాబు, బొడ్డు వెంకట్రామారావు, నూతలపాటి వెంకటేశ్వర్లు, బండి రామారావు, షేక్ రహమతుల్లా, ఇనుకుళ్ల బ్రహ్మారెడ్డి, కోలేటి సూర్యప్రకాశ్, కోలేటి రాధాకృష్ణ, వంకాయలపాటి సత్యనారాయణ, కొల్లి బాబు, నూతలపాటి మంగతాయమ్మ, తిరుపతి కొండలరావు, ఆలస్యం నాగయ్య పాల్గొన్నారు.

# సింగరేణిని కాపాడేది కేసీఆరే

- నల్లనేల బతకాలంటే మళ్లీ సీఎంగా ఉండాలి
- కార్మికులకు హక్కులు, కోల్ బెల్ట్ అభివృద్ధి ఘనత ఆయనదే
- చెన్నూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ విప్ బాల్క సుమన్
- కాసిపేట-2గనిపై గేట్ మీటింగ్
- బీఆర్ఎస్ పార్టీకే మద్దతు అంటూ కార్మికుల నినాదాలు


కాసిపేట : మాట్లాడుతున్న చెన్నూర్ బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్, చిత్రంలో టీబీజీకేఎస్ అధ్యక్షుడు వెంకట్రావు

కాసిపేట, నవంబర్ 18 : సింగరేణిని అన్ని రకాలుగా కాపడేది సీఎం కేసీఆరేనని, సంస్థ బతకాలంటే మళ్లీ ఆయన ముఖ్యమంత్రిగా ఉండాలని చెన్నూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ విప్ బాల్క సుమన్ అన్నారు. మందమర్రి ఏరియాలోని కాసిపేట-2 ఇంక్లైన్ గని ఆవరణలో శనివారం టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా టీబీజీకేఎస్ అధ్యక్షుడు వెంకట్రావుతో కలిసి బాల్క సుమన్ మాట్లాడారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణిలోని వారసత్వ ఉద్యోగాలు పోగొడితే, తెలంగాణ ప్రభుత్వం వచ్చాక సీఎం కేసీఆర్ కారుణ్య నియామకాలు చేపట్టి, ఉద్యోగావకాశాలు కల్పించారన్నారు. సింగరేణిని అభివృద్ధి చేసిన ఘనత ఆయనదేనని స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ రాకముందు సింగరేణి ఎలా ఉండేనో కార్మికులు ఆలోచించాలని కోరారు. సంస్థ అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమైందన్నారు. సింగరేణిని గ్లోబల్ ఆర్గనైజేషన్ చేయాలని, భవిష్యత్‌లో అత్యధికంగా కార్మికుల సంఖ్య పెంచాలని సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న సింగరేణిని (49 శాతం వాటా) కాంగ్రెస్ హయాంలో కేంద్రానికి అప్పగించారని విమర్శించారు. గడ్డం వెంకటస్వామి కుటుంబ హయాంలోనే సింగరేణిని నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగా కేంద్రానికి ఆ వాటాను కట్టబెట్టారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ఎప్పుడైనా జై తెలంగాణా అన్నాడా.., కార్మికులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. టికెట్లు అమ్ముకునే ఆయనకు, కాంగ్రెస్‌కు తెలంగాణను అప్పగిస్తే రాష్ట్రాన్ని ముంచుతారని విమర్శించారు. నెల రోజుల ముందు వచ్చి వివేక్, వినోద్ డబ్బు సూటుకేసులు పెట్టి, అందరిని కొంటున్నారని ఆరోపించారు. సింగరేణిలో బావుల వేలం వేస్తే వ్యాపారులుగా ఉన్న వివేక్‌లాంటి వాళ్లకు లాభమని చూస్తున్నారని, కానీ కార్మికులకు నష్టమని తాము అడ్డుకుంటున్నామని గుర్తుచేశారు. సింగరేణిపై ఏ మాత్రం అవగాహన లేని వివేక్‌ను చిత్తుగా ఓడించాలని కార్మికులను కోరారు. కాంగ్రెస్‌కు ఓటువేస్తే సింగరేణిని ముంచిన వారమవుతామని పేర్కొన్నారు. కార్మికులంతా సంఘాలకు అతీతంగా బీఆర్ఎస్‌కు మద్దతుగా చెన్నూర్, బెల్లంపల్లి నియోజకవర్గాల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనతో పాటు దుర్గం చిన్నయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సింగరేణితో అందరిదీ పేగు బంధమన్నారు. కార్మికుల తరుపున గొంతునై నినదిస్తూ ఏజెంట్‌గా సేవ చేస్తానని, పేద బిడ్డనైన తనకు మద్దతు ఇచ్చి, పెట్టుబడిదారి వివేక్‌ను చిత్తుగా ఓడించాలని కోరారు. కాగా, చెన్నూర్, బెల్లంపల్లిలో ఎమ్మెల్యేలుగా బాల్క సుమన్, దుర్గం చిన్నయ్యను గెలిపించుకుంటామని కార్మికులు నినాదాలు చేస్తూ మద్దతు తెలిపారు.

### కార్మికుల హక్కుల సాధన కేసీఆర్‌తోనే : టీబీజీకేఎస్ అధ్యక్షుడు వెంకట్రావు..

కోల్ ఇండియాలో కూడా లేని 16 డిమాండ్లు సింగరేణిలో సాధించుకున్నామని, అది సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమైందని టీబీజీకేఎస్ అధ్యక్షుడు బీ వెంకట్రావు పేర్కొన్నారు. మిగితావి కూడా సాధించుకుందామని తెలిపారు. కార్మికులకు పెర్క్ ట్యాక్స్ కట్టకుండా చేస్తామన్నారు. సీఎం కేసీఆర్ కృషితోనే కార్మికుల తల్లిదండ్రులకు కార్పొరేట్ వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. కార్మికులకు అన్ని రకాలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. 32 శాతం లాభాల వాటా తీసుకున్నామన్నారు. అందరం బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా ఉండాల్సిన అవసరం ఉందని, తాము చేసిన పనులు, సేవలను గుర్తించి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు బీఆర్ఎస్‌లో చేరారు. కాగా, వారికి విప్ సుమన్ గులాబీ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు విప్ సుమన్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ మందమర్రి ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ బడికల సంపత్, రీజనల్ సెక్రటరీ వో రాజశేఖర్, ఏరియా కార్యదర్శి వొడ్నాల రాజన్న, పెంద్రం రాజరెడ్డి, వెంకటరమణ, పిట్ కార్యదర్శి కారుకూరి తిరుపతి, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి సారంగపాణి, గోపాల కృష్ణ, సెగ్గం శ్రీనివాస్, కొత్తపల్లి ఉదయ్, జాడి శివ, నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.


కాసిపేట : బీఆర్ఎస్‌లో చేరిన కార్మికులకు కండువా కప్పుతున్న బాల్క సుమన్

### దుర్గామాత ఆలయంలో పూజలు..

మందమర్రి, నవంబర్ 18 : మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని కేకే-1 సీఎహెచ్‌పీ ఆవరణలో గల దుర్గామాత ఆలయంలో పార్టీ నాయకులతో కలసి విప్ బాల్క సుమన్ పూజలు చేశారు. అనంతరం ఆలయ పూజారి నర్సింగ్ భవాని, భక్తులు విప్ సుమన్‌ను శాలువాలతో సన్మానించారు. ఎన్నికల్లో విజయం సాధించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ ఇన్‌చార్జి బత్తుల శ్రీనివాస్, నాయకులు మేడిపల్లి మల్లేశ్, బండారి సూరిబాబు, సీపెల్లి సాగర్, దూడపాక రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్డీలతో రైతుల నడ్డి విరిచిందే కాంగ్రెస్..

- రుణమాఫీల పేరిట గతంలోనే మోసం.. ఇప్పుడు మళ్లీ దగా..
- అందుకే కేసీఆర్ రైతుబంధు తెచ్చి కర్షకులను ఆదుకున్నారు..
- అందుకని రైతులంతా బీఆర్ఎస్ ప్రభుత్వానికి తోడుండాలి
- కొణిజర్ల ప్రచారంలో ఎంపీ నామా, బీఆర్ఎస్ అభ్యర్థి మదన్


ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ మదన్‌లాల్

కొణిజర్ల, నవంబర్ 18: గతంలో రుణమాఫీల పేరు చెప్పుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. అన్నదాతలను నిలువునా మోసం చేసిందని, ఇప్పుడు మళ్లీ అదే పేరు కర్షకులను దగా చేసేందుకు మాయమాటలతో హామీలు ఇస్తోందని ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు విమర్శించారు. అప్పుడు సక్రమంగా రుణమాఫీ చేయకుండా వడ్డీలతో రైతుల నడ్డి విరిచిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని దుయ్యబట్టారు. అందుకే తెలంగాణ సాధించాక సీఎం కేసీఆర్ అన్నదాతల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించారని గుర్తుచేశారు. అనేక పథకాలు తెచ్చారని వివరించారు. రైతుబంధు పథకం తెచ్చి పంటల సాగుకు ముందుగానే పెట్టుబడి సాయం అందిస్తున్నారని గుర్తుచేశారు. రైతుల కోసం దేశంలోనే మరెక్కడా లేనన్ని పథకాలు తెలంగాణలోనే కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. ఒక్క రైతుబంధు పథకం ద్వారానే రూ.73 వేల కోట్లను వెచ్చించి వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసిన ఘనత కేసీఆర్ సర్కారుకే దక్కుతుందని స్పష్టం చేశారు. కొణిజర్ల మండలంలో శనివారం పర్యటించి ఆయన.. వైరా ఎమ్మెల్యే రాములునాయక్, బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ గెలుపును కాంక్షిస్తూ ఆయనతో కలిసి అంజనాపురం, గుబ్బగుర్తి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ నామా మాట్లాడుతూ.. అన్నదాతలకు అండగా నిలిచిన బీఆర్ఎస్ సర్కారుకు రైతులు కూడా తోడుగా నిలవాలని కోరారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉంటేనే మరిన్ని పథకాలు అందుతాయని అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్ మాట్లాడుతూ.. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని అన్నారు. ఈ ఎన్నికల్లో తనకు అధిక మెజార్టీ అందించాలని కోరారు. బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు వై.చిరంజీవి, ఏలూరి శ్రీనివాసరావు, పోట్ల కవిత, మాన్‌సింగ్, మీర్జా రోశన్ బేగ్, పోట్ల శ్రీనివాసరావు, కిలారు మాధవరావు, డేరంగుల బ్రహ్మం, పోగుల శ్రీను, పాసంగులపాటి శ్రీను, కిలారు కిరణ్, జడ మల్లేశ్‌యాదవ్, సాయిన్ని నర్సయ్య, మోరంపూడి ప్రసాద్, దావా విజయ్, తాటి శ్రీను, అనుమోలు శ్రీనివాసరావు, దుగ్గిన్ని శ్రీను, రావుల వెంకయ్య, కుమ్మరి గంటయ్య, షేక్ మౌలానా, కుమ్మరి నాగేశ్వరరావు, జక్కంపుడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.